**Info Cell**

| Publication | Namaste Telangana | Date | 25.05.2015 |
|---|---|---|---|
| Edition | Hyderabad | Page | 08 |

# ఎంటర్‌ప్రెన్యూర్స్ మనలో నుంచే తయారవుతారు



మాట్లాడుతున్న దీపక్

**నమస్తేతెలంగాణ, సిటీబ్యూరో :** పరిశ్రమల వ్యవస్థాపకులు ఎక్కడి నుంచో పుట్టరని.. మనలో నుంచే తయారవుతారని లెమన్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఫౌండర్ దీపక్ అభిప్రాయపడ్డారు. ఉద్యోగాల కోసం పాకులాడకుండా.. మనమే వ్యవస్థాపకులుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. లెమన్ ఐడియాస్ పేరుతో 20వ శతాబ్దంలో వ్యవస్థాపక రంగంలో అవకాశాలపై ఆదివారం సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్‌లో యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాపార రంగంలో విస్తృతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాల్సింది పోయి.. యువతంతా ఉద్యోగాల కోసం పరుగులు పెడుతోందని దీపక్ ఆందోళన వ్యక్తం చేశారు. యువత వైఖరిలో మార్పు రావాల్సి ఉందని, పది మందికి తామే ఉపాధి కల్పించే మార్గాలను అన్వేషించాలని

**లెమన్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఫౌండర్ దీపక్**

సూచించారు. 'స్టార్ట్ ఆప్' రంగంలో యువతకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఉదాహరణకు.. ఫ్లిప్‌కార్ట్ ఒక చిన్న యాప్‌తో వస్తువులను అమ్మడం ద్వారా వ్యాపార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. నూతన ఆవిష్కరణలు.. ఆలోచనలే పెట్టుబడిగా ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా ఉపాధి పొందవచ్చన్నారు. ఎంటర్‌ప్రెన్యూర్ రంగంలో రాణించడానికి వీలుగా తమ సంస్థలో గ్లోబల్ ప్రోగాం ఇన్ ఎక్స్‌పెరిమెంటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ పేరుతో కోర్సును ఆఫర్ చేస్తున్నామని, 9 మాసాల వ్యవధి గల ఈ కోర్సులో చేరడానికి రూ. 1.2 లక్షల ఫీజును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు www.lemon-school.com లో సంప్రదించాలన్నారు.